క్లుప్తంగా

క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వీఓఏలు

నంగునూరు(సిద్దిపేట): వీఓఏల వేతనాలు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నంగునూరులో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటానికి వీఓఏలు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించడం హర్షనీయమన్నారు. వీరికి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్, లింగంగౌడ్, జయపాల్‌రెడ్డి సంఘీబావం తెలిపారు.

సన్మానం



ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న వీఓఏలు

మిరుదొడ్డి(దుబ్బాక): వీఓఏల గౌరవ వేతనం పెంచుతూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని శుక్రవారం వీఓఏలు సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు సూకూరి లింగం, పట్టణ అధ్యక్షుడు బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ నంట బాపురెడ్డి, నితిన్, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



దేవేందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

కొండపాక(గజ్వేల్): డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని శుక్రవారం టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పరామర్శించారు. దేవేందర్‌రెడ్డి తల్లి లక్ష్మి ఇటీవలే మృతిచెందారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ ఎంపీపీ కనకయ్య, నాయకులు రామకృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డి, స్వామి, కనకయ్య, రవీందర్ పాల్గొన్నారు.

నేడు అమరుల ఆశయ సాధన జేఏసీ సమావేశం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తెలంగాణ అమరుల ఆశయాల సాధన జేఏసీ సమావేశం శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు జేఏసీ జిల్లా కన్వీనర్ మీసం నాగరాజు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అమరుల ఆశయాల సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాములు నాయక్ హాజరుకానున్నట్టు తెలిపారు.

క్రీడా పాఠశాలకు ఎంపిక



శ్రీహర్ష

మర్కూక్(గజ్వేల్): మండలంలోని అంగడికిష్టాపూర్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీహర్ష ఇటీవల స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో జిల్లా నుంచి పాల్గొన్నాడు. శుక్రవారం జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలలో ఐదో తరగతిలో ఎంపికై అడ్మిషన్ పొందినట్టు హెచ్‌ఎం ఓంకార్ తెలిపారు.

రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీస్



మున్సిపల్ చైర్‌పర్సన్ వనితకు జ్ఞాపికను అందజేస్తున్న బ్రహ్మకుమారీస్

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్దిపేట బ్రహ్మకుమారీస్ కేంద్రం ప్రతినిధులు మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతి కృష్ణకు రాఖీలు కట్టారు. అనంతరం జ్ఞాపికలను అందజేశారు.

అన్ని వర్గాలు ఏకతాటిపైకి రావాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని గౌరవెల్లి, అంతక్కపేట, చాపగానీతండా, కట్కూర్, కన్నారం గ్రామాల్లో శుక్రవారం పల్లె పల్లెకు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. అన్నివర్గాలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

పార్కింగ్.. పరేషాన్



చిన్నకోడూరులోని యూనియన్ బ్యాంకు వద్ద పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో ఖాతాదారులు వాహనాలను రోడ్డుకు ఇరువైపులా అస్తవ్యస్తంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సక్రమంగా పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – చిన్నకోడూరు(సిద్దిపేట)

కమ్యూనిటీ భవనాలకు మోక్షం



మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ భవనాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషితో మండలానికి రూ.19 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాల నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురానున్నారు. – తొగుట(దుబ్బాక)

సీపీఎస్‌ను రద్దు చేయండి



దుబ్బాక: నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

దుబ్బాక: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ధర్మాజీపేట జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, విష్ణువర్ధన్, నరేందర్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం

సిద్దిపేటరూరల్: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు ఇవ్వాలి

దౌల్తాబాద్(దుబ్బాక): పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ సూజాతకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి త్యాగరాజు మాట్లాడుతూ.. పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత తీర్చడానికి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పీఆర్టీయూ టీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జంగా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మాధవరెడ్డి, హేమలత, అరుణ, సుజాత, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): సెప్టెంబర్ 1వ తేదీ ఉద్యోగులకు చీకటి దినమని ఎస్‌టీయూ జిల్లా అర్థిక కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. భోజన విరామ సమయంలో బెజ్జంకి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు.

దుబ్బాకరూరల్: అక్బర్‌పేట– భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాక్టో వైస్ చైర్మన్ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1 చీకటి దినం

మిరుదొడ్డి(దుబ్బాక): ఉపాధ్యాయ ఉద్యోగులకు సెప్టెంబర్ ఒకటి చీకటి దినమని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ భూపాల్ అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్, రవిశేఖర్, ప్రకాష్, పద్మావతి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మిరుదొడ్డి(దుబ్బాక): అన్నివర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం అన్నారు. మండల పరిధిలోని కాసులాబాద్‌లో కమ్యూనిటీ నూతన భవనాలను, మన ఊరు– మనబడి నిధులతో పనులు చేపట్టిన ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణాలకు దీటుగా పల్లెలను తీర్చిదిద్దడానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మెదక్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎంఈఓ జోగు ప్రభుదాసు, దుబ్బాక ఆత్మకమిటీ చైర్మన్ భాస్కరాచారి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, ఎంపీటీసీలు నర్సింహులు, లక్ష్మీమల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

దుబ్బాకరూరల్: మండలంలోని పర్సరాంనగర్‌లో ముదిరాజ్ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ. 4 లక్షలు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ, జెడ్పీటీసీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరాజ్, తిరుపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

చేర్యాల(సిద్దిపేట): నిత్యావసర సరుకుల ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముస్త్యాలలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు రేపాక కుమార్, రవీందర్, ఎజాస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని చిట్యాల, గుర్జకుంటలో నిరసన తెలిపారు

10 నుంచి సామాజిక పరివర్తన యాత్ర



మాట్లాడుతున్న నాయకులు

దౌల్తాబాద్(దుబ్బాక): ఈనెల 10వ తేదీ నుంచి 20 వరకు దుబ్బాక నియోజకవర్గంలో సామాజిక పరివర్తన పాదయాత్రను చేపడుతున్నామని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్, బామ్ సేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాంపల్లి తెలిపారు. శుక్రవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, హక్కులు, చట్టాలు, ఓటు హక్కు, సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు, రాయపోల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పుట్టరాజు, కోశాధికారి నర్సింహులు, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సాయిలు పాల్గొన్నారు.

ముగిసిన దీక్ష



దీక్షను విరమింపజేస్తున్న జేఏసీ ప్రతినిధి

చేర్యాల(సిద్దిపేట): రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐదు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం ముగిసింది. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ చక్రధర్ మాట్లాడుతూ.. జేఏసీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారంతో పాటు డివిజన్ సాధనకు పోరాటం చేశామన్నారు. డివిజన్ ప్రకటన రాని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. దీక్షలో జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్త నంబర్లు ఇవే..

సిద్దిపేటకమాన్: జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయని శుక్రవారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి తెలిపారు.

అధికారి	ఫోన్ నంబర్
ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్	
మెదక్ డిప్యూటీ కమిషనర్	8712658901
మెదక్ అసిస్టెంట్ కమిషనర్	8712658905
సిద్దిపేట ఎక్సైజ్ జిల్లా అధికారి	8712658905
అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్	
(ఉమ్మడి మెదక్ జిల్లా)	
ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి	8712658906
అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి	8712658908
సిద్దిపేట సీఐ టాస్క్‌ఫోర్స్	8712658927
సిద్దిపేట ఎస్‌హెచ్‌ఓ	8712658928
గజ్వేల్..	8712658929
చేర్యాల	8712658930
హుస్నాబాద్	8712658931
మిరుదొడ్డి	8712658925

సంక్షిప్త వార్తలు

◆ రోగులకు పండ్ల పంపిణీ

హుస్నాబాద్: జానపద గాయకుడు సారంగపాణి వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టీవీ, రేడియో జానపద గాయకుడు గడిపె మల్లేశ్ మాట్లాడుతూ.. సారంగపాణి జీవితం, జానపద చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు పాల్గొన్నారు.

◆ పద్మశాలి శంఖారావానికి తరలిరండి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఈనెల 3వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న పద్మశాలి శంఖారావాన్ని విజయవంతం చేయాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోర మల్లేశం, సిద్దిపేట పద్మశాలి సమాజం కార్యదర్శి చేర్యాల మల్లికార్జున్, యువజన సంఘం అధ్యక్షుడు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

◆ ఆర్థిక సహాయం

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు తహసీల్దార్ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. దహన సంస్కారాల కోసం తహసీల్దార్ కార్యాలయం తరపున రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్ఐ రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

◆ క్రీడలు ప్రారంభం



మర్కూక్(గజ్వేల్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడలను శుక్రవారం మర్కూక్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఉదయ్ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా అండర్ 14, అండర్ 17 మండలస్థాయి ఖోఖో, కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, హెచ్‌ఎం పద్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ భక్తుల ప్రత్యేక పూజలు

మిరుదొడ్డి(దుబ్బాక): శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డిలోని భక్తాంజనేయ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకాలు, చందనోత్సవం, తమలపాకుల అర్చన వంటి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

బీసీ నాయకుడికే టికెట్ కేటాయించాలి

- ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు



మల్లన్నకు ముడుపు కడుతున్న మండల శ్రీరాములు

కొమురవెల్లి(సిద్దిపేట): జనగామ బీఆర్‌ఎస్ టికెట్ బీసీ నాయకుడినైన తనకే కేటాయించాలని ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు కోరారు. శుక్రవారం సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, అలాగే టికెట్ దక్కాలని కొమురవెల్లి మల్లన్నకు ముడుపు కట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గంలో స్థానికేతరులు అధికారం చలాయిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సీఎం కేసీఆర్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి కేటీఆర్ దగ్గర కావడంతో ఎమ్మెల్సీ పదవులు దక్కాయని పేర్కొన్నారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి రక్తతిలకం దిద్దారు. కార్యక్రమంలో రాజు, రాములు చారి, నర్సింహులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరులపై చర్యలేవి?

- దుబ్బాక మండల సభలో నిలదీసిన సభ్యులు



మాట్లాడుతున్న ఎంపీపీ కొత్త పుష్పలత

దుబ్బాకరూరల్: గతేడాది దుబ్బాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ. 42 లక్షలు అవినీతి జరిగిందని, ఇప్పటి వరకు దానిపై స్పందన లేదని చీకోడ్ ఎంపీటీసీ సభ్యుడు రాంరెడ్డి నిలదీశారు. శుక్రవారం ఎంపీపీ కొత్త పుష్పలత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోలేదని, డబ్బులను ఎందుకు రికవరీ చేయలేదని ప్రశ్నించారు. తిమ్మాపూర్ ఎంపీటీసీ మాధవి మాట్లాడుతూ.. మహిళా గ్రూపు సభ్యులతో సంతకాలు చేయించుకుని రూ.11 లక్షలు రుణం తీసుకుని చెల్లించడం లేదని మండిపడ్డారు. గ్రామంలో పాసిగాని కుంట కబ్జాకు గురైందని, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చీకోడ్ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ రాంరెడ్డి డిమాండ్ చేశారు. రోడ్లు గుంతలమయంగా మారాయని, మలుపుల వద్ద చెట్లు అడ్డంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పెద్దగుండవెల్లి సర్పంచ్ రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్పందించడం లేదని మండిపడ్డారు. జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, ఎంపీడీఓ భాస్కరశర్మ, తహసీల్దార్ జయంత్, వైస్ ఎంపీపీ రవి, వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యను అలవర్చుకోండి



డాక్టర్ వినయ్‌బాబును సన్మానిస్తున్న అధ్యాపకులు

సిద్దిపేటఅర్బన్: నేటి తరం విద్యార్థులు సాంకేతిక విద్యను అలవర్చుకోవాలని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వినయ్‌బాబు సూచించారు. శుక్రవారం పొన్నాల శివారులోని ఇందూరు ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డేను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంజినీరింగ్‌లో ఏ కోర్సు అయినా మంచి భవిష్యత్ ఉందని, పోటీ రంగంలో నిలదొక్కుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో కల్పించామని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీపీ రాజు, డైరెక్టర్లు రవీంద్రరావు, ఆయా విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

మద్దూరు(హుస్నాబాద్): చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ శనివారం నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చేర్యాల అభివృద్ధి, ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం జరిగే పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కమలాకర్ యాదవ్, గద్దల మహేందర్, రమేష్, సాంబయ్య, నర్సింలు, అనిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

'అక్రమ అరెస్టులు సరికాదు'

గజ్వేల్‌రూరల్: సీఎం కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్‌లో అభివృద్ధిని పరిశీలించేందుకు వస్తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని బీజేపీ గజ్వేల్ అసెంబ్లీ కోకన్వీనర్ బండారు మహేష్ అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ.. రోడ్లు, భవనాలు నిర్మించినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్టు కాదన్నారు. మల్లన్నసాగర్ బాధితులకు న్యాయం జరగలేదని, నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు రాలేదని వాపోయారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, తిరుపతిరెడ్డి, ఆనంద్‌సాయిగౌడ్, నవీన్, రమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

స్మృతివనం సంకల్పం గొప్పది



మట్టి, నీరు, బియ్యాన్ని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన సైనికుల సేవలను నిరంతరం గుర్తుచేసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన స్మృతివనం సంకల్పం గొప్పదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విద్యాసాగర్ అన్నారు. మేరీ మిట్టి– మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలువురి నుంచి మట్టి, నీరు, పిడికెడు బియ్యం సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన కోసం నిరంతరం తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గొప్పవన్నారు. వారం రోజులపాటు ప్రతి ఇంటికి తిరిగి మట్టి, నీరు, బియ్యం సేకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

◆ అధైర్య పడొద్దు

గజ్వేల్‌రూరల్: బాధిత కుటుంబాలను ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. పట్టణానికి చెందిన విలేకరి వేణుమాధవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పొన్నాల కుమార్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

◆ వైభవంగా రథోత్సవం

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో రాజరాజేశ్వర స్వామి రథోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏటా రాఖీ పౌర్ణమి మరుసటి రోజు రథోత్సవం నిర్వహిస్తారు. కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

◆ శభాష్ సంతోషిని



అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పెద్ద తండాకు చెందిన గుగులోతు భారతీ, కాళిదాస్ దంపతుల కుమార్తె సంతోషిని ఇటీవల నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలో 1,646 ర్యాంక్ సాధించింది. ఈసందర్భంగా గురువారం రాత్రి తీజ్ పండుగకు హాజరైన ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సంతోషిని అభినందించి సన్మానించారు.

◆ కూరెల్లలో 'మేరీ మాటీ– మేరా దేశ్'

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని కూరెల్లలో బీజేపీ మండలాధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో మేరీ మాటీ– మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో ఈనెల 1వ తేదీ నుంచి 15 వరకు మట్టిని సేకరిస్తామని తెలిపారు.